# సూర్య


నేటి దినపత్రిక


www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 29 డిసెంబరు 2024





## ఎస్సీ ఎస్టీ సమస్య లు త్వరితగతిన పరిష్కరించాలి

### :జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




- కలెక్టరేట్లో జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ సమీక్ష సమావేశం.
- సంక్షేమ వసతి గృహాలలో నూతన మెనూ ను తప్పకుండా పాటించాలి.



- మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందేలా చూడాల్సిన బాధ్యత ఆయా శాఖల సంక్షేమ సంక్షేమ అధికారులదే.

మిగతా 4లో

## దివ్యాంగుల సమస్యలు త్వరితగతినపరిష్కరించాలి

### :జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



మిగతా 8లో

## రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి

### : చంద్రశేఖర్ ,జిల్లా అదనపు కలెక్టర్

- జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలి
- రోడ్డు ప్రమాదాల నివారణపై జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష





మిగతా 4లో

## కళ్యాణ మహొత్సవానికి పటిష్టమైన పోలిస్ బందోబస్తు : ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు హుస్నాబాద్ ఏసిపి సతీష్

- పోలిస్ అధికారులకు పలు సూచనలు
- పోలిస్ సిబ్బందికి దిశా నిర్దేశం
- కేటాయించిన ప్రదేశాలలో విధులు నిర్వహించాలి
- విహెచ్ఎఫ్ సెర్చ్ యాండిల్ చేయాలి
- భక్తులతో మర్యాదగా మాట్లాడాలి- క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలి
- కళ్యాణ వేదిక వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు
- పోలిస్ కంట్రోల్ రూం ఏర్పాటు



మిగతా 3లో

# రాయితీపై మొక్కజొన్న విత్తనాలు పంపిణీ

మర్కుక్ మేజర్ న్యూస్ : జాతీయ ఆహార భద్రత మిషన్ – మొక్కజొన్న పథకంలో రాయితీ పై మండలంలోని రైతులకు బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి రాధిక మరియు ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ గణేష్ పల్లి లోని హనుమాన్ పట్లేయర్ షాపులో శనివారం ప్రారంభించారు . ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రాధిక గారు మాట్లాడుతూ మండలంలో పత్తి సాగు చేసిన రైతులు పత్తిని తీసి వేసి మొక్కజొన్న పంటను విత్తడం జరుగుతుందని, అలాంటి వారికి జాతీయ ఆహార భద్రత మిషన్ – మొక్కజొన్న పథకంలో భాగంగా బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న 5 కేజీల ప్యాకెట్ పూర్తి ధర రూ. 1375 గాను, రూ. 500 సబ్సిడీ పోగా రూ. 875 చెల్లించి విత్తనాలు పొందవచ్చని తెలిపారు. దీనికి గాను రైతులు తమ పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్ మరియు ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని హనుమాన్ ఫర్టిలైజర్స్, గణేష్పల్లి నందు నాన్ సబ్సిడీ డబ్బులు రూ. 875 చెల్లించి రాయితీ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు




పొందగలరని అన్నారు. మర్కుక్ మండలానికి 200 ప్యాకెట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్, ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి వసంతరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు విష్ణు యాదవ్, రజినికాంత్ గౌడ్, మీనాక్షి మరియు రైతులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న పర్సును అప్పచెప్పిన ఆర్టీసీ సిబ్బంది



సిద్దిపేట:మేజర్ న్యూస్: మంచిర్యాల జిల్లాకు చెందిన విక్టర్ దయాల్ శనివారం ఉదయం సిద్దిపేట డిపోకు చెందిన బస్సులో ప్రజ్ఞాపూర్ నుండి సిద్దిపేటకు వస్తున్న క్రమంలో తన పర్సు పోగొట్టుకున్నానని సిద్దిపేట కొత్త బస్టాండ్ ఇన్చార్జి రాజేందర్ ను సంప్రదించగా ఈ విషయంపై దృష్టి పెట్టి విక్టర్ దయాల్ ప్రయాణించిన బస్ టికెట్ తో ఆ బస్సు కండక్టర్ కే. మహేశ్వర్ రెడ్డి విధులు నిర్వహిస్తున్నాడని గుర్తించారు.ఈ విషయంలో కండక్టర్ మహేశ్వర్ రెడ్డిని సంప్రదించగా తనకు విధినిర్వహణలో భాగంగా ఆ పర్సు బస్సులో దొరికిందని దానిని డిపోలో అప్పచెప్పానని బదులివ్వగా రాజేందర్ డిపోకు వెళ్లి క్యాష్ ఏడిసి బి. శ్రీనివాస్ గౌడ్ కు విషయం వివరించగా డిపో మేనేజర్ వై.సుఖేందర్ రెడ్డి సూచన మేరకు చార్ట్ కంట్రోలర్ పి.యాదయ్య చేతుల మీదుగా విక్టర్ దయాల్ కు పర్సు అందజేశారు.పర్సు అందుకున్న విక్టర్ దయాల్ తన ఏటీఎం కార్డు,పాన్ కార్డు,క్రెడిట్ కార్డు,ఆధార్ కార్డులతో పాటు ఐదు వందల యాభై రూపాయల నగదు కూడా ఉన్నాయని ఆర్టీసీ డిపో మేనేజర్ కి,సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ కొమురవెల్లి మల్లన్న కళ్యాణానికి పటిష్టమైన బందోబస్తు



కొమురవెల్లి మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు, హుస్నాబాద్ ఏసీపి సతీష్ సిద్దిపేట ఏసీపీ మధు గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్ చేర్యాల సిఐ శ్రీను కొమురవెల్లి ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో ఫోన్ తాత దేవి దేవుడు కళ్యాణం జరుగు తోటబావి మరియు పరిసర ప్రాంతాలు వీఐపీ పార్కింగ్ జనరల్ పార్కింగ్ దర్శన ప్రదేశాలను పరిశీలించి బందోబస్తు నిర్వహించే అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు హుస్నాబాద్ ఎసిపి సతీష్ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణం మహోత్సవం బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు కళ్యాణోత్సవం పార్కింగ్ టెంపుల్ ఆవరణ గర్భగుడి దర్శనం తదితర అంశాల గురించి దిశా నిర్దేశం చేశారు రేపు ఉదయం 6 గంటలకు అధికారులు సిబ్బంది కేటాయించిన ప్రదేశంలో విధి నిర్వహణలో ఉండాలని సూచించారు. ఇన్చార్జి అధికారులందరూ తప్పకుండా విహెచ్ఎఫ్ సెర్చ్ యాండిల్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సరియైన సమయానికి వచ్చి విధులు నిర్వహించాలని దర్శనానికి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు మన వల్ల ఎవరికి ఇబ్బంది కలగకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. బందోబస్తు విషయంలో కానీ ఏ విషయంలోనైనా ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారులకు తెలియపరచాలని సూచించారు. దేవుని కళ్యాణంలో విధులు నిర్వహించడం అదృష్టంగా భావించాలని సూచించారు.మూడు నెలల పాటు ప్రతి ఆదివారం బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు బందోబస్తును 4 సెక్టార్లుగా విభజించడం జరిగింది 1 కళ్యాణ మహోత్సవం వేదిక తోటబావి వద్ద 2 టెంపుల్ ఆవరణ గర్భగుడి దర్శనం 3 ట్రాఫిక్ 4 పార్కింగ్ ప్రదేశాలు వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాట చేయడం జరిగింది. పోలీస్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేస్తున్నాం ప్రతి డిపార్ట్మెంట్ సంబంధించిన వారు కంట్రోల్ రూంలో అందుబాటులో వుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు మరియు విఐపి దర్శనం, శీఘ్ర దర్శనం, సాధారణ దర్శనం మూడు విభాగాలుగా విభజించడం జరిగింది కళ్యాణ వేదిక వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది పార్కింగ్ ప్రదేశాలలో మరియు టెంపుల్ ఆవరణలో 75 సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. అడిషనల్ డీసీపీలు02 ఎసిపిలు06 సిఐలు25 ఎస్ఐలు 26 ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుళ్లు కానిస్టేబుళ్లు మహిళా కానిస్టేబుళ్లు మహిళ హోంగార్డులు బీడీ టీమ్స్ యాక్సెస్ కంట్రోల్ రోప్ పార్టీ మొత్తం 361 అధికారులు సిబ్బంది మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది. పార్కింగ్ ప్రదేశాలు తోటబావి సమీపంలో ఎడమవైపు చుట్టు కాంపౌండ్ వాళ్ళు ఉన్న



ప్రదేశంలో విఐపి పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది సిద్దిపేట చేర్యాల కిష్టంపేట మరియు కొమురవెల్లి కమాన్ నుండి వచ్చే వాహనదారులు బస్టాండ్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది హైదరాబాద్ కొండపోచమ్మ టెంపుల్ నుండి ఐనాపూర్ గ్రామం వచ్చే వాహనదారులకు కొమురవెల్లి పెట్రోల్ పంపు వెనుక ఉన్న ఖాళీ ప్రదేశంలో శ్రీ హోటల్ వెనుక ఉన్న ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి వాహనాలు పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేసి ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకుని వెళ్లాలని సూచించారు రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పెడితే వచ్చిపోయే భక్తులకు ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందని అట్టి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్ గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి చేర్యాల సిఐ శ్రీను ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ మరియు సీఐలు ఇన్స్పెక్టర్లు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ ఖానాపూర్.కె గ్రామానికి చెందిన మూడ్ విఠ్య నాయక్ మరణించినందున వారి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుమారులకు మనో ధైర్యం తెలిపి మీకు అన్ని రకాలుగా నేను అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట మాజీ జడ్పీటీసీ నర్సింహా రెడ్డి మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్ మాజీ ఉపసర్పంచ్ ప్రభు ప్రశాంత్ సాగర్ బిక్య నాయక్ టీచర్ రామ్లానాయక్ పవార్ సింగ్ హర్యా నాయక్ భీల్యా నాయక్ మూడ్ దేవిసింగ్ శివరామ్ నాయక్ బొట్టు చందర్ నాయక్ తదితరతాండా వాసులు పాల్గొన్నారు.

## తీగలకుంటపల్లి పురుషుల పొదుపు సంఘం నూతన కార్యాలయం ప్రారంభోత్సవం



కోహెడ మేజర్ న్యూస్:మండలం లోని తీగలకుంటపల్లి గ్రామ పురుషుల పొదుపు సంఘం నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సహా వికాస అధ్యక్షురాలు కాసర్ల జయప్రద .అనంతరం వారు మాట్లాడుతూ పురుషుల పొదుపు సంఘం దినదినం అభివృద్ధి చెందుతుందిన మరింత సభ్యులను పెంచుకుంటూ సకాలంలో అప్పులు తీసుకుని బకాయిలు లేకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సహా వికాస కోశాధికారి,ఎర్రవెల్లి రేవతి,సమితి అధ్యక్షులు పిల్లి ప్రభాకర్, సమితి ఉపాధ్యక్షులు మెతుకు లింగారెడ్డి,సమితి గణకులు గాజుల మల్లయ్య,వివిధ సంఘ అధ్యక్షులు భీమ్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి,కంది సత్యనారాయణ రెడ్డి,సకినాల రమేష్,సంఘ ఉపాధ్యక్షులు ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఇట్టిరెడ్డి రజనీకాంత్ రెడ్డి,ఇట్టిరెడ్డిమహేశ్వర్ రెడ్డి,ఇట్టిరెడ్డి అమర్ రెడ్డి,తడకల రాజగోపాల్ రెడ్డి, వట్టిపల్లి రాజేందర్ రెడ్డి,వట్టిపల్లి రవీందర్ రెడ్డి,దయ్యాల మహేందర్,ఎండి చాంద్,వట్టిపల్లి శ్రీనివాస్ రెడ్డి,మెట్టు సంజీవరెడ్డి,గణకులు దయ్యాల రాజు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు అగు శ్రీమతి రహిమున్నిసా బేగం భర్త మహ్మద్ యూసుఫ్, నివాసము ఇంటి నెం.12-72/1/1, గజ్వేల్ పట్టణము మరియు మండలము, జిల్లా సిద్ధిపేట గారు గజ్వేల్ పట్టణము లోని సర్వే నెం. 545 లో 100.00 చదరపు గజాల ప్లాటును రిజిస్టర్డ్ సెల్ డీడ్ నెం. 7146/2021 ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దీని హద్దులు తూర్పు: ఇంటర్నల్ రోడ్డు, పడమర బాకీ రాములు మరియు నైబర్స్ ప్లాట్, ఉత్తరము: పెరుమాండ్ల సిద్దులు మరియు ఇంటర్నల్ రోడ్, దక్షణము: సి.హెచ్. నర్సింలు ప్లాట్ కలవు. యిట్టి ప్లాట్ యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ లు 1) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3318/2011, 2) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 442/2009 లు బ్యాగ్ లో నా క్లయింట్ గజ్వేల్ నుండి ప్రజ్ఞాపూర్ గ్రామమునకు ఆటోలో వెళ్ళుచుండగా పోగొట్టుకున్నారు. ఇట్టి దస్తావేజులు ఎవరికైనా దొరికినచో క్రింద తెలిపిన నా కార్యాలయములో అందజేసి తగిన పారితోషికము పొందగలరు. సదరు డాక్యుమెంట్స్ ఎవరికైనా లభించిన యెడల అట్టి డాక్యుమెంట్లను ఎవరినా దేనికిని ఉపయోగించినా, వారికి ఎలాంటి హక్కులు సంక్రమించవు, మరియు చట్ట బద్దముగా చెల్లనేరావు. కావున పైన తెల్పిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు 3318/2011, 442/2009లో తెల్పిన ఆస్తిపై ఎవరికైనా హక్కులు అభ్యంతరములు మరియు ఆక్షేపణలు ఉన్న యెడల తగిన ఆడారాలతో ఈ ప్రకటన వెలువడిన ఏడు రోజులలో తెలియజేయగలరు. తదుపరి ఆక్షేపణలు చెల్లనేరవు.

వి. శ్రీనివాస్, అడ్వకేట్ అండ్ నోటరి, ఇంటి నెం. 7-9, ప్రశాంత్ నగర్, గజ్వేల్, సిద్ధిపేట జిల్లా %- 502278,
జజుూా: 9440507247

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల అందజేత

**- 20 వేల రూపాయలతో 40 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు**
**- వంగ రాజేశ్వర్ రెడ్డి సేవలు అభినందనీయం**



నంగునూర్ మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న దాతల సహాయ సహకారాలు ఎంతో అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. నంగునూరు మండలం జేపీ తండా ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి పుట్టినరోజు కానుకగా 40 మంది విద్యార్థులకు సుమారు 20 వేల రూపాయల విలువ గల స్పోర్ట్స్ డ్రెస్సులను తాజా, మాజీ సర్పంచ్ భూక్యా భిక్షపతి నాయక్, పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి ఎంఈఓ దేశి రెడ్డి శనివారం విద్యార్థులకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రం అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిరుపేదలకు ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవలు అమోఘమని, అడగగానే తన స్వంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులకు 20 వేల రూపాయలతో స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేయడం అతని సేవాభావానికి నిదర్శనమని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు దాతల సహకారం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. వంగ రాజేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవలు, నిరుపేదలకు అందిస్తున్న సహాయ సహకారాలు ప్రజల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని తెలిపారు. అతని సేవా దృక్పథం నేటి యువతకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందని, అందుకే యువత అతని అడుగుజాడల్లో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ యాదవ్, అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్ పర్సన్ లక్ష్మి, లక్ష్మణ్ నాయక్, భాస్కర్, యాదగిరి, కొమురయ్య, సంపత్, సంతోష్ నాయక్, సంతు, శివ పాల్గొన్నారు.

## సూర్య ఎఫెక్ట్






కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కుకునూరుపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో రాజీరహదారి పై ఆర్ఓబీ నిర్మాణంపై సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన హెచ్ కె ఆర్ యాజమాన్యం, మరియు ఆర్ఓబి కాంట్రాక్టర్ ఆర్ఓబి నిర్మించి, ఆరు నెలలు గడవకముందే ఇనుప పట్టీలు దెబ్బతినడంతో తీవ్ర ఇబ్బందులు ప్రయాణికులు పడుతున్నారు. సిసి రోడ్డు పగుళ్లు,గుంతలుగా మారింది. గతవారం ప్రచురించిన కథనానికి స్పందించి, శనివారం యాజమాన్యం మరమ్మత్తులు చేపట్టారు. తారు రోడ్డు నిర్మాణం పనులు కూడా చేపడుతామని అధికారులు తెలిపారు.

## కళ్యాణ మహోత్సవానికి పటిష్టమైన పోలిస్ బందోబస్తు : ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు హుస్నాబాద్ ఏసిపి సతీష్

**- పోలిస్ అధికారులకు పలు సూచనలు - పోలిస్ సిబ్బందికి దిశా నిర్దేశం - కేటాయించిన ప్రదేశాలలో విధులు నిర్వహించాలి - విహెచ్ఎఫ్ సెర్చ్ యాండిల్ చేయాలి**
**- భక్తులతో మర్యాదగా మాట్లాడాలి- క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలి - కళ్యాణ వేదిక వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు - పోలిస్ కంట్రోల్ రూం ఏర్పాటు**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నేడు జరిగే శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు, హుస్నాబాద్ ఏసీపి సతీష్, సిద్ధిపేట ఏసీపీ మధు, గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, కలసి దేవుడు కళ్యాణం జరుగు తోటబావి, పరిసర ప్రాంతాలు వీఐపీ పార్కింగ్, జనరల్ పార్కింగ్ దర్శన ప్రదేశాలను, పరిశీలించి, బందోబస్తు నిర్వహించే అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణం మహోత్సవం బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు, కళ్యాణోత్సవం, పార్కింగ్, టెంపుల్ ఆవరణ, గర్భగుడి దర్శనం, తదితర అంశాల గురించి దిశా నిర్దేశం చేశారు. నేడు ఉదయం 6 గంటలకు అధికారులు సిబ్బంది కేటాయించిన ప్రదేశంలో విధి నిర్వహణలో ఉండాలని సూచించారు. ఇన్చార్జి అధికారులందరూ తప్పకుండా విహెచ్ఎఫ్ సెర్చ్ యాండిల్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సరియైన సమయానికి వచ్చి విధులు నిర్వహించాలని దర్శనానికి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు.పోలీసుల వల్ల ఎవరికి ఇబ్బంది కలగకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. బందోబస్తు విషయంలో కానీ ఏ విషయంలోనైనా ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారులకు తెలియపరచాలని సూచించారు. దేవుని కళ్యాణంలో విధులు నిర్వహించడం అదృష్టంగా భావించాలని సూచించారు.మూడు నెలల పాటు ప్రతి ఆదివారం బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.



**బందోబస్తును సెక్టార్లుగా విభజించడం జరిగింది**

కళ్యాణ మహోత్సవం వేదిక తోటబావి వద్ద, టెంపుల్ ఆవరణ గర్భగుడి దర్శనం, ట్రాఫిక్ పార్కింగ్ ప్రదేశాలు వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాట చేయడం జరిగిందన్నారు. పోలీస్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి డిపార్ట్మెంట్ సంబంధించిన వారు కంట్రోల్ రూంలో అందుబాటులో వుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు మరియు విఐపి దర్శనం, శీఘ్ర దర్శనం, సాధారణ దర్శనం, మూడు విభా మూడు విభాగాలుగా విభజించడం జరిగిందన్నారు. కళ్యాణ వేదిక వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పార్కింగ్ ప్రదేశాలలో మరియు టెంపుల్ ఆవరణలో 75 సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు.. అడిషనల్ డీసీపీలు/02, ఎసిపిలు/06, సిఐలు/25, ఎస్ఐలు/26, ఏఎస్ఐలు/ హెడ్ కానిస్టేబుళ్లు,/ కానిస్టేబుళ్లు/ మహిళా కానిస్టేబుళ్లు/ మహిళ హోంగార్డులు/,బీడీ టీమ్స్, యాక్సెస్ కంట్రోల్, రోప్ పార్టీ మొత్తం 361 అధికారులు సిబ్బంది మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

పార్కింగ్ ప్రదేశాలు తోటబావి సమీపంలో ఎడమవైపు చుట్టు కాంపౌండ్ వాళ్ళు ఉన్న ప్రదేశంలో విఐపి పార్కింగ్ సిద్దిపేట, చేర్యాల, కిష్టంపేట మరియు కొమురవెల్లి కమాన్ నుండి వచ్చే వాహనదారులు బస్టాండ్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాల పార్కింగ్ హైదరాబాద్, కొండపోచమ్మ టెంపుల్ నుండి, ఐనాపూర్ గ్రామం వచ్చే వాహనదారులకు కొమురవెల్లి పెట్రోల్ పంపు వెనుక ఉన్న ఖాళీ ప్రదేశంలో, శ్రీ హోటల్ వెనుక ఉన్న ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి వాహనాలు పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేసి ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకుని వెళ్లాలని సూచించారు. రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పెడితే వచ్చిపోయే భక్తులకు ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందని అట్టి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, మరియు సీఐలు, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ప్రధానిగా దేశ ఆర్థిక మంత్రిగా ఆర్బిఐ గవర్నర్ గా ఎన్నో సేవలందించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల దేశానికి తీరని లోటు అని కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, రెడ్డమైన రవీందర్ అన్నారు. శనివారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో రామాలయ కమాన్ వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, దేశం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కారాలను అమలు చేయడంలో ఆర్థిక రంగం నిపుణుడుగా మన్మోహన్ సింగ్ తన విద్వత్తును ప్రదర్శించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఇండ్ల కనకయ్య,ప్యాక్స్ డైరెక్టర్ నరసింహ చారి,జిల్లా బీసీ అధ్యక్షుడు కందురి ఐలయ్య,శివలింగు సత్యం గౌడ్, మాజీ సర్పంచ్ మిట్టపల్లి ఋషి, రాగం వెంకటేష్,మంగోల్ శ్రీనివాస్ రెడ్డి,కోల ఉపేందర్,కొంతం కరుణాకర్, తాడూరి రమేష్,గౌటి భూపాల్,బాలేష్,తుం నవీన్, బురమైన మల్లేష్,గ్యారమైన స్వామి తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి

**- పండగ వాతావరణం లో జిల్లాలో రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు మొదలు**
**- రాష్ట్ర మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప దినంగా మౌనం పాటించిన క్రీడాకారులు క్రీడాభిమానులు**
**- జిల్లాలో అంగరంగ వైభవంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు మొదలు : యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి... మెదక్ పట్టణంలో మహిళలకు అవుట్డోర్ స్టేడియంలో మరియు పురుషులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు శనివారం నాడు మొదలయ్యాయని యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్రీడా రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారు చేయాలని ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు పోవాలన్నారు ఇప్పటివరకు మొత్తం 21 జిల్లాలు క్రీడా పోటీలకు రిపోర్టు చేశాయని. 336 మంది పురుషులు, 320మంది మహిళలు ఈ పోటీలలో పాల్గొన్నారు అని చెప్పారు. వీరితోపాటు 82 మంది వివిధ జిల్లాల జట్టు మేనేజర్లు, కోచ్ లు మరియు 25 మంది టెక్నికల్ అఫీషియల్స్ 80 మంది వ్యాయామ ఉపాధ్యాయులు మరియు జిల్లా యువజన మరియు క్రీడా శాఖ సిబ్బంది మొత్తం 843 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని చెప్పారు ఈ పోటీలు 31-12-2024. వరకు కొనసాగుతాయని, ఈ కార్యక్రమంలో పిఈటి ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాయకులు, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్





శర్మ, SATG పరిశీలకుడు భరత్ కుమార్, SGF కార్యదర్శి రమేష్, పీడీలు దాసరి మధు, దేవేందర్ రెడ్డి, అశోక్, ప్రతాప్ సింగ్ , రాజేందర్, చంద్రమోహన్, వినోద్, లతీఫ ఉంది సార్, మాలతి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. గెలుపొందిన వారి వివరాలు పేర్కొన్నారు

మహిళల విభాగంలో ఫలితాలు 1.నిజాంబాద్ 11-0 కొత్తగూడెం పై గెలుపు. 2. సిద్దిపేట్ 11-0 పెద్దపల్లిపై గెలుపు. 3. వరంగల్ 16-10 తో నల్గొండ పై గెలుపు. 4. హనుమకొండ 13-02 ఓ హైదరాబాద్ పై గెలుపు, 5. రంగారెడ్డి 13-02 తో ఆసిఫాబాద్ బై గెలుపు. 6. మహబూబ్నగర్ 10-00. జనగాంపై గెలుపు. 7. జగిత్యాల్ 11-01 తో మంచిర్యాల్ పై గెలుపు.

పురుషుల విభాగంలోబీ 1. హనుమకొండ 15-0 తో రాజన్న సిరిసిల్లపై గెలుపు. 2. మెదక్ 12-0 మేడ్చల్ పై గెలుపు. 3. హైదరాబాద్ 2-0 తో మంచిర్యాలపై గెలుపు.

# ఎస్సీ ఎస్టీ సమస్య లు త్వరితగతిన పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

● కలెక్టరేట్లో జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ సమీక్ష సమావేశం. ● సంక్షేమ వసతి గృహాలలో నూతన మెనూ ను తప్పకుండా పాటించాలి.
● మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందేలా చూడాల్సిన బాధ్యత ఆయా శాఖల సంక్షేమ సంక్షేమ అధికారులదే.



సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి...ఎస్సీ ఎస్టీ ల సమస్యలు అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోజిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో వివిధ కోర్టులలో పెండింగ్లో ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారం కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని కోర్టు కేసులు, రెవెన్యూ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల పరిస్థితులు, సీనియర్ సిటిజన్ సమస్యలు వంటి పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఎస్సీ ఎస్టీల కేసుల విచారణను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ప్రతి నెలా ఆయా మండలాలలోని ఒక గ్రామంలో రెవెన్యూ, పోలీసు అధికారులు సివిల్ రైట్స్ డే, ను గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.సీనియర్ సిటిజన్ల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు పారితోషకం వెంటనే అందించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.లేబర్ యాక్ట్ అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వసతి గృహాలలో కొత్త మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నదో లేదో డివిజన్ జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పరిశీలించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ హాస్టల్ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలలో ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే ప్రతిపాదనలు పంపాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు మెరుగు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహార లోపం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నూతన మెనూ ప్రకారం ప్రతిరోజు వంటలు వండి విద్యార్థులకు అందించాలన్నారు.హాస్టల్ వార్డెన్ ల కొరత రాకుండా, నియామకాలలో జిల్లాలోని అన్ని డివిజన్లకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీసు రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు.అన్ని శాఖల అధికారులు తమ నెలసరి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డిడి సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ బియ్యం డెలివేరి వేగం పెంచాలి : అదనపు కలెక్టర్ రైస్ మిల్లర్లకు ఆదేశాలు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....సిఎంఆర్ బియ్యం డెలివేరివేగం పెంచాలని అదనపు కలెక్టర్ నగేష్ రైస్ మిల్లర్స్ ను ఆదేశించారు.శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సిఎంఆర్ బియ్యం డెలివేరి పురోగతి పై జిల్లాలని రైస్ మిల్లర్స్ తో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మిల్లర్లు వానాకాలం 2023-24 బియ్యం డెలివేరిని ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపల 100% పూర్తి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. యాసంగి 2023-24 సీజన్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి 2,52,013 మెట్రిక్ టన్నుల ధాన్యం జిల్లాలోని 67 రైస్ మిల్లులకు కేటాయించటం జరిగిందని, ఇందుకు గాను 1,70,856 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంది అని తెలిపారు. ఇందులో ఈ రోజు నాటికి 99,339 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి మిల్లర్లు అందజేశారని, ఇప్పటికే 58% టార్గెట్ పూర్తి చేశారని, మిగిలిన 42% టార్గెట్ పూర్తి చేయటానికి 71,517 మెట్రిక్ టన్నుల బియ్యం గడువులోపల ప్రభుత్వానికి అందజేయాలని రైస్ మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు గాను ప్రభుత్వం 25-జనవరి, 2025 నాటికి 100%




టార్గెట్ పూర్తి చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశం లో జిల్లా మేనేజర్, పౌర సరఫరాల హరికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి సురేశ్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు చంద్రపాల్ మరియు జిల్లా రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి: చంద్రశేఖర్ ,జిల్లా అదనపు కలెక్టర్

● జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలి
● రోడ్డు ప్రమాదాల నివారణపై జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష

సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి:-జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసు ,ఆర్ అండ్ బి ,పంచాయతీరాజ్ శాఖ ల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లో సమావేశ మందిరం లో, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ తీసుకోవలసిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ఆర్ అండ్ బి,



స్థానిక సంస్థల అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమని పేర్కొన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రమాదాలు జరగకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలుచేపట్టాలన్నారు. సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.నేషనల్ హైవే 16 ఎక్స్టెన్షన్ పనులు జరుగుతుండటంతో, ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోడ్డుకి ఇరువైపులా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం ప్రమాదాల



ప్రధాన కారణమని, ఈ సమస్యకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల తీవ్రగాయాల నుంచి రక్షణ పొందవచ్చని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రమాద ప్రదేశాల్లో రుంబుల్ స్ట్రిప్స్, సూచిక బోర్డులు వంటి రహదారి భద్రతా సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు.రహదారి పక్కన ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించడంతోపాటు, ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.స్కూల్ విద్యార్థులు, వాహనదారులు, వ్యాపారులు, కర్మాగార సిబ్బందికి రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలు జరిగితే సమయానికి అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, 108 సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు.ప్రమాద సమయంలో స్పందనలో ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి, ఆసుపత్రికి ఎలా చేర్చాలి వంటి అంశాలపై డిఎం అండ్ హెచ్ ఓ ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు.గ్రామపంచాయతీ పరిధిలోని నేషనల్ హైవే రహదారులను శుభ్రంగా ఉంచాలని, చెత్తను రహదారుల పక్కన వేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి, ఈ ఈ రాంబాబు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు,పంచాయతీరాజ్ అధికారులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శనైశ్చరుని దర్శించుకున్న మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలో శనివారం నాడు శని త్రయోదశి సందర్భంగా శ్రీ శనైశ్చరుని దర్శించుకున్న మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్. గ్రామ పురోహితులు ఉమా శంకర్ శర్మ, రవి ప్రసాద్ శర్మలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తైలాభిషేకం నిర్వహించి అదనపు కలెక్టర్ కు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్మకరణ మాజీ సర్పంచ్ కాజీపేట రాజేందర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పటిష్ట ప్రణాళిక ఎమ్మెల్సీ షేరి సుభాష్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పటిష్ట ప్రణాళిక నడుమ చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై అదనపు కలెక్టర్ నగేష్, ముఖ్య ప్రణాళిక అధికారి , బద్రీనాథ్, ఈ.ఈ పి



ఆర్ నరసింహులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్సీ నియోజకవర్గ అభివృద్ధి నిధులపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఎమ్మెల్సీ నియోజకవర్గ అభివృద్ధి నిధులతో పటిష్ట ప్రణాళికలతో అహర్నిశలు కృషి చేస్తున్నామని ఇందుకుగాను 2021- 22, 2022- 23 సంవత్సరము గాను5 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో 94 పనులు చేపట్టడం జరిగిందని ఇందులో సిసి రోడ్లు, భవన నిర్మాణాలు ఉన్నట్లుగా చెప్పారు ఇప్పటివరకు 55 పనులు కంప్లీట్ చేయడం జరిగిందని, 24 పనులు వివిధ దశలో పురోగతిలో ఉన్నవని వివరించారు. పెండింగ్ పనులను వేగం పెంచాలని, వివిధ దశలలో పురోగతిలో ఉన్న పనులనువచ్చే జనవరి 2025 నెలాఖరు వరకు పూర్తి చేసే దిశగా లక్ష్యాలు కనుగుణంగా పనిచేయాలి అన్నారు. .2023-24 సంవత్సరమునకు 03 కోట్లు మంజూరైనవని ప్రభుత్వ మార్గదర్శకాలు వచ్చిన వెంటనే ప్రతిపాదన సిద్ధం చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.నియోజకవర్గంలో గ్రీన్ ఫండ్ కింద 62 లక్షల నిధులు మంజూరైనవని మెదక్ పట్టణంలో గాని, కుల్చారం మండలంలో నవగ్రహ వనం నక్షత్రవనం కార్యక్రమం అమలు చేయాలని ఆలోచనతో ముందుకు పోతున్నామన్నారు. నవగ్రహ వనం అనగా 9 గ్రహాలకు సంబంధించి వివిధ చెట్లు నాటేందుకు ప్రణాళికలు రూపొందించాలని, 21 నక్షత్రాలకు గాను చెట్లు నాటి వాటి పేర్లు బోర్డులతో సహా ఏర్పాటు చేయాలని వైకుంఠ రథాలు మంజూరు చేసేందుకు కూడా పునరా ఆలోచన చేస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

## వ్యవసాయశాఖ ద్వారా సబ్సిడీలో మొక్కజొన్న విత్తనాలు - మండల వ్యవసాయ అధికారి సతీష్

కోహెడ మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో జాతీయ ఆహార భద్రత మిషన్ పథకంలో భాగంగా రాయితీపై మండలంలోని రైతులకు బయోసీడ్ కంపెనీకి సంబంధించిన 9544 హైబ్రిడ్ మొక్క జొన్న విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సతీష్ తెలిపారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సతీష్ మాట్లాడుతూ వానాకాలం పత్తి సాగు చేసిన రైతులు పత్తిని తీసివేసి ప్రస్తుతం యాసంగిలో మొక్కజొన్న పంటను విత్తడం జరుగుతుందని అన్నారు.జాతీయ ఆహార భద్రత మిషన్-మొక్కజొన్న పథకంలో భాగంగా రైతులకు బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్క జొన్న 5 కేజీల ప్యాకెట్ పూర్తి ధర 1375 రూపాయలు ఉండగా 500 రూపాయలు సబ్సిడీ పోగా 875 రూపాయలు చెల్లించి రైతులు విత్తనాలు తీసుకోవచ్చునని తెలిపారు.అవసరం ఉన్న రైతులు వారి పట్టా పాసుబుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని వ్యవసాయ కార్యాలయం నందు సంప్రదించి నాన్ సబ్సిడీ డబ్బులు 875 రూపాయలు చెల్లించి రాయితీ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు తీసుకోవాలని సూచించారు.

# పవన సుత యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వెటర్లు,దుప్పట్ల పంపిణీ పాల్గొన్న మాజీమంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలోని స్థానిక నాసర్ పుర బ్రిడ్జ్ స్కూల్లోని విద్యార్థులకు పవనసుత యూత్ ఆధ్వర్యంలో శనివారం స్వెటర్స్,దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హాజరై పవనసుత యూత్ సభ్యులతో కలిసి విద్యార్థులకు స్వెటర్లు, దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతూ పవనసుత యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని అభినందించారు.దాదాపు ఇరవై సంవత్సరాలుగా పవ-నసుత యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను చేపట్టడం ఎంతో మందికి ఆదర్శప్రాయమన్నారు.యువత ముందుకు వచ్చి హాస్టల్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని సూచించారు.పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టేనని మానవ సేవయే మాదవ సేవని చాటాలన్నారు.యువత డిసెంబర్ 31న దావత్ లు అంటూ మధ్య, మాంసాలకు ఖర్చు చేసి ఆరోగ్యాన్ని దెబ్బ తీసుకునే బదులు హాస్టల్లోని పేద పిల్లలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని రాష్ట్రంలోని యూత్,యువజన సంఘాలకు పిలుపుని చ్చారు.చలికాలంలో విద్యార్థులు ఆడపిల్లలు,మగపిల్లలు వేడి నీళ్లు రాక దుప్పట్లు రాక ఇబ్బంది పడుతున్నారని ఈసారి ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వలేదని మండిపడ్డారు.గత 4 నెలల నుండి మేస్ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు పెండింగ్ లేదని శాసన సభ సాక్షిగా చెప్పారని జీతం అగొచ్చు కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏం అయిందని నిలదీశారు.ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి,చేతలు గడప దాటడం లేదని మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదు రేవంత్ రెడ్డి అని పరిపాలన మీద పట్టు కోల్పోయారని ప్రభుత్వం విఫలమైనట్టు అనిపిస్తుందన్నారు. ముఖ్యమంత్రి మాటలు అధికారులు వినడం లేదా లేక ముఖ్యమంత్రి ఉత్త మాటలు చెప్పానని అధికారులకు చెబుతున్నారా అని అర్థం కావడం లేదన్నారు.ముఖ్యమంత్రి అంటే అధికారులకు భయం లేదా విలువ లేదా గౌరవం లేదా అంటూ అన్నిచోట్ల మెస్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు,స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు,బిఆర్ఎస్ నాయకులు పాల సాయిరాం, నాయకం లక్ష్మణ్ పవన సుత యూత్ అధ్యక్షులు దొరగొల్ల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కొంక చంద్రం,సెక్రటరీ మన్నే యాదగిరి,సహాయ కార్యదర్శి మండల రాజు,కోశాధికారి లింగం గౌడ్,గౌరవ సలహాదారులు కాముని నగేశ్,జడేజా,ధరిపల్లి శ్రీనివాస్, తెల్జీరు శ్రీనివాస్ యాదవ్,కార్యవర్గ సభ్యులు కొంక బుగ్గరాజు,కాటిక మల్లేశం,వేముల నర్సింలు,వల్లెపు రాజు,చెట్ట మైన శ్రీనివాస్,చిలుక ఆంజనేయులు,ఏ.లింగం,ఫిట్ల అశోక్,దారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాల వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం కార్యక్రమం



కొడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని శ్రీ బాల వీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టురాముల శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం ,చందన అలంకరణ ,హారతి ,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాధన అందజేశారు. గ్రామం తో పాటు పరిసర గ్రామాల భజన భక్తులు ఆలయంలో భజనలు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని అన్నదానం చేస్తే సకలం శుభం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ-స్తులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి హెల్పర్లకు ఓరియంటేషన్ శిక్షణ



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండల పరిధిలోని గ్రామాల అంగన్వాడి కేంద్రాల్లో విధులు నిర్వహించే హెల్పర్లకు రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ సిఆర్పి భార్గవి, అంగన్వాడి సూపర్వైజర్ పుష్పలత మాట్లాడుతూ రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. పిల్లలు తమంత తాము వ్యక్తిగత పనులు చేసుకునే విధంగా హెల్పర్ల యొక్క ప్రవర్తన బాధ్యతల పై పలు సూచనలు సలహాలు అందించినట్లు తెలిపారు. సెంటర్ శుభ్రంగా ఉంచుతూ మెనూ ప్రకారం వంట పరిశుభ్రంగా చేయడం టీచర్లు లేని సమయంలో కథలు పాట లు ఆటలు పిల్లలకు ఎలా నేర్పించాలని దానిపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు అంజలి శ్వేత ఫైనాన్స్ అండ్ అడ్మిట్ నరసింహారెడ్డి అంగన్వాడి హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార పంపిణీ పై ముఖ గుర్తింపు



కొండపాక మేజర్ న్యూస్ : అంగన్వాడి కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న పోషకాహారం పై ముఖ గుర్తింపు అవగాహన కార్యక్రమం శనివారం బం దారం గ్రామంలో కొండపాక సెక్టర్ సూపర్వైజర్ ఇంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడు నెలల పిల్ల నుండి మూడు సంవత్సరాల పిల్లలు వరకు పోషకాహారం అందించే లబ్ధిదారులందరికీ అంగన్వాడీ టీచర్లకు ముఖం గుర్తింపు పై అవగాహన కల్పించారు లబ్ధిదారులకు ఆధార్ కార్డు ద్వారా ఈ కేవైసీ చేసే విధానంపై శిక్షణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పోషణ్ ట్రాకర్ అభియాన్ కనకరాజు అంగన్వాడీ టీచర్లు పి రజిత సిహెచ్ అండర్ ముత్యాలు గర్భవతులు తల్లులు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న బస్టాండ్ ను పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని అదేశించిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



గజ్వేల్ మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న బస్ స్టాండ్ పనులను పరిశీలించిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ లో బస్టాండ్ పనులు కొనసాగుతున్నాయని, త్వరితగతిన బస్టాండ్ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ బాలకృష్ణ కీ ఆదేశించడం జరిగింది. పూర్తవుతే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, ఇతర గ్రామాల నుండి గజ్వేల్ కీ విద్య బ్యాసం కోసం వస్తున్న విద్యార్థిని విద్యార్థులకు అలాగే ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే బస్టాండ్ పనులను పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ కీ కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ బాలకృష్ణ తదితరులు ఉన్నారు

# కాశమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని 11వ వార్డులో, వార్డు కౌన్సిలర్ ఓదెల రాజేశ్వరి మాణిక్ రావు ఆధ్వర్యంలో కాశమ్మ విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించడం జరిగింది. మొదటగా విగ్నేశ్వర పూజా కార్యక్రమాలు పుణ్యాహవాచనము, దేవత ఆవాహన, అగ్ని ప్రతిష్ట, జనాది, ధ్యానాది, శయది వాసములు, తదుపరి యంత్ర విగ్రహ ప్రతిష్ట, బలి ప్రధానం, పూర్ణహుతి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. చివరగా కాశమ్మ విగ్రహ ప్రతిష్టాపన వార్డు కౌన్సిలర్ రాజేశ్వరి మాణిక్ రావు దంపతుల చేతుల మీదుగా ప్రతిష్టించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే, కొవ్వూరి సంగమేశ్వర్, జగన్ , శ్రీనివాస్ , శ్రీశైలం, చిదానందం, విజయ్ కుమార్, ఆకుల పాండు, మనోహర్, ఆకులకృష్ణ, మురళి, శ్రీ మాణిక్ ప్రభు మందిర భక్త బృందం పట్టణ నాయకులు మరియు భారీగా భక్తులు పాల్గొన్నారు. తదుపరి భక్తులందరికీ మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

# సీసీ రోడ్ల పనులు పరిశీలించిన చైర్పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డు కేబిఆర్ కాలనీలో శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి పర్యటించారు.వార్డులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి కాంట్రాక్టర్ తో మాట్లాడారు. సీసీ రోడ్ల పనులను నాణ్యతగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని చైర్ పర్సన్ సూచించారు. అనంతరం కాలనీ మహిళలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.కార్యక్రమంలో కాలనీ మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# కాజిపల్లి గ్రామంలో పర్యటించిన నీటిపారుదల శాఖ,పిసిబి అధికారులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి గండి చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిని తగ్గించాలని గ్రామస్తులు నీటిపారుదల శాఖ, పిసిబి అధికారులను కోరారు.శనివారం నీటిపారుదల శాఖ డిప్యూటీ ఈఈ రామస్వామి, ఏఈ ప్రసాద్, పిసిబి ఎన్విరాన్మెంట్ శాస్త్రవేత్త రవీందర్ చెరువులు పరిశీలించి నీటి నమూనాలను సేకరించారు.ఎఫ్ టి ఎల్ పరిధి తగ్గించాలని గ్రామస్తులు అధికారులను కోరారు. కాలుష్యమయంగా మారుతున్న చెరువు కుంటలను కాపాడి గ్రామస్తుల జీవనోపాధిని కాపాడాలని ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్, నాయకులు నవీన్ కుమార్ అధికారులను విజ్ఞప్తి చేశారు.సమస్య పరిష్కారానికి తగువిధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు గ్రామస్తులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, జేఏసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెల్లా పూర్ మునిసిపాలిటీ సర్కిల్ వద్ద మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో లిప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము ఈ రోజు మన్మోహన్ సింగ్ శ్రద్ధాంజలి ఘటిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కౌన్సిలర్ భరత్, జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, మైనార్టీ జిల్లా కన్వనర్ వాజీద్, తెల్నాపుర్ మునిసిపాలిటీ మైనార్టీ అధ్యక్షులు అక్రం, మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయినాథ్ రెడ్డి, నవారి శ్రీనివాస్ రెడ్డి, నావరి సాయినాథ్ రెడ్డి, తూర్పు శ్రీనివాస్, దరని రాజు, జావేద్, భాస్కర్ రెడ్డి, మంగలి



మహేష్, మంగలి ప్రశాంత్, లడ్డు శ్రీనివాస్ రెడ్డి, కోటే రాజు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి : బాల్ నర్సయ్య

కొండపాక మేజర్ న్యూస్.... ఈనెల 30వ తేదీన కలెక్ట రేట్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నరసయ్య తెలిపారు శనివారం మండల పరిధిలోని వెలికట్ట చౌరస్తా వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు అమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అందుకు జిల్లాలో పనిచేస్తున్న కార్మికులందరూ అత్యధిక గ్రామాల నుండి కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు గ్రామీణ అమ్మవారి కార్మికులు పనిచేస్తున్న ఐకెపి రైస్ మిల్లు ఐరన్ సిమెంట్ డిపోలలో పనిచేస్తున్న వారిని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మన చేశారు అనంతరం కరపత్రం విడుదల చేశారు గత కొన్ని సంవత్సరాలుగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఎన్నో పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు కార్మికులను వెంటనే ప్రభుత్వ గుర్తింపు పొంది సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు ప్రమాద బీమా ఈఎస్ఐ పిఎఫ్ గ్రాడ్యుటి పెన్షన్ సౌకర్యాలు కల్పించి కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలని అన్నారు 50 సంవత్సరాలు పైబడిన వారందరికీ



పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రమాదంలో మరణించిన కార్మికులకు 10 లక్షల రూపాయల నష్టపరిహారం సహజ మరణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని వారి పిల్లల చదువులకు స్కాలర్షిప్ ఇవ్వాలని చేశారు ఈ కార్యక్రమంలో తమరి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కనకయ్య సిఐటియు మండల అధ్యక్షులు బర్మా కొమురయ్య నాయకులు జగపతి నాగరాజు బాబా కొమురయ్య నరసింహులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు మృతి.. లీలా గ్రూపు చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆర్థిక సాయం

రామాయంపేట మేజర్ న్యూస్ : సీనియర్ జర్నలిస్ట్ పాతూరి నర్సాగౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. అంత్యక్రియలు అయన స్వగ్రామం నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో శనివారం రోజు జరిగాయి. . మెదక్ లో ప్రజాశక్తి, ఆంధ్రప్రభ విలేకరిగా అనేక సంవత్సరాలపాటు ఆయన పనిచేశారు. నర్సా గౌడ్ మరణం విషయం తెలుసుకొని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీ.జి.శ్రీనివాస్ శర్మ,, జర్నలిస్టుల సంక్షేమ కమిటీ సభ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి తదితరులు నస్కల్ గ్రామానికి చేరుకొని అంత్యక్రియలో పాల్గొన్నారు. అలాగే జర్నలిస్టుల ద్వారా విషయం తెలుసుకున్న లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 5000 రూపాయలను ఆయన కుమారులకు అందజే సారు. అంత్యక్రియల్లో టీ యూడబ్ల్యూజ్ నాయకులు శ్రీధర్, చంద్రపు అమరేందర్ రెడ్డి, పాతూరి రమేష్ గౌడ్, వూ డెం దేవరాజు, మద్దెల సత్యనారాయణ, కట్ట ప్రభాకర్, రాగి లింగం, రాధా కిషన్,బల్ల యాదగిరి రాజు, చంద్రం గౌడ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు కాగా జర్నలిస్టు నర్సా గౌడ్ మృతి పట్ల



ఐజెయూ సభ్యులు బుక్క అశోక్, సోషల్ మీడియా కమిటీ సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నాగరాజు సంతాపం తెలిపారు.

## తడి చెత్త పొడి చెత్త పై అవగాహన నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త

గజ్వేల్ మేజర్ న్యూస్: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 04వ మరియు 16 వ వార్డ్ లలోని తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు మున్సిపల్ చైర్మన్ Nc.రాజమౌళి మున్సిపల్ చైర్మన్ Ncరాజమౌళి అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ నర్సయ్య గారి ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్స్ తలకొక్కుల భాగ్యలక్ష్మీ దుర్గ ప్రసాద్, పంబాల అర్చన శివ కుమార్ గారితో కలిసి చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . అలాగే ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్త వాళ్ళ కలిగి ప్రయోజనాలను గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరలను పరిశుభ్రంగా ఉ ంచుకోవాలని చైర్మన్ తెలియజేసారు. పరిశుభ్రత కోసం ప్రతి వారానికి రెండు గంటల పాటు శ్రమ దానం చేయాలని తడి పొడి చెత్తను వేరు చేసి ప్రతి రోజు వచ్చే మున్సిపల్ స్వచ్ఛ వాహనానికి అందించాలని తెలిపారు. తడి పొడి, హానికర చెత్త సేకరణ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కీ కృషి చేయాలని అన్నారు. అలాగే చెత్తను రోడ్డు మీద కానీ మురికి కాలువలో, వార్డ్ లలో ఖాళీ ప్రదేశాలలో కానీ వేయరాదని అలా వేసిన వారిని గుర్తించి వారికి జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీనీ ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిదడానికి కృషి చేయాలని అన్నారు. అలాగే తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్తను వేరు చేసిన వారిని చైర్మన్ Nc రాజమౌళి ,




కమీషనర్ నర్సయ్య శాలువాతో సన్మానిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రోజు కూడా ఇలాగే కొనసాగించాలి వారికీ తెలిపారు. అలాగే రోజు ఒక వార్డ్ లో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పై కూడా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వాటిలో కూడా ప్లాస్టిక్ కానీ, డైపర్లను గాని ఇతర వస్తువుల ను వేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ తలకొక్కల భాగ్య లక్ష్మీ దుర్గ ప్రసాద్, పంబల అర్చన శివకుమార్ , బేసిల్ ఫౌండేషన్ సభ్యులు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, వార్డ్ అధ్యక్షులు, నాయకులు, వార్డ్ ప్రజలు, RPలు, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



మద్దూరు/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామానికి చెందిన సోగాల కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక బిఆర్ఎస్ నాయకులు తెలిపిన సమాచారం మేరకు జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మద్దూర్ దూల్మిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ జీడికంటి సుదర్శన్, మాజీ ఎంపిటిసి గుజ్జుక సమ్మయ్య, మర్మాముల గ్రామ మాజీ సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరశురాములు, గ్రామ శాఖ అధ్యక్షులు నంద శీను, నాయకులు కాసర్ల కనకరాజు, నల్లగొప్పుల రాములు, షకీల్ అహ్మద్, ప్రభాకర్, మహేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా నదిలో గుర్తుతెలియని శవం




కొల్చారం మేజర్ న్యూస్: మంజీరా నదిలో గుర్తు తెలియని శవం కనిపించింది. పతంశెట్టిపల్లి మెయిన్ రోడ్ నుంచి ఏడుపాయల వన దుర్గ భవాని గుడికి వెళ్లే దారిలో మొదటగా వచ్చే బ్రిడ్జి సమీపంలో మంజీరా నీటి మడుగులో కనిపించినట్లు పొతంశెట్టిపల్లి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కొల్చారం పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇచ్చారు ఏఎస్ఐ తార సింగ్ సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు శవానికి ఎర్రని బనియన్ వేసుకుని నల్లని ప్యాంటు వేసుకున్నట్టు మృతుని వయస్సు 44 సం ఉన్నట్టు ఏఎస్ఐ సమాచారం తెలిపారు పోతం శెట్టిపల్లి పంచాయతీ కార్యదర్శి అరుంధతి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ తారా సింగ్ కేస్ ఫైల్ చేశారు.

## కొల్చారంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య



కొల్చారం మేజర్ న్యూస్: సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ సర్వే ఎట్టకేలకు పకడ్బందీగా కొనసాగుతుంది ఇల్లు లేని నిరుపేదలకు తగు న్యాయం జరిగే విధంగా సర్వేను పకడ్బందీగా చేస్తున్నట్టు తెలుస్తుంది. శనివారం కొల్చారం మండలం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి సర్వేలో జడ్పీ సీఈవో ఎల్లయ్య కొల్చారం వాడల్లో తిరిగి సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి పంచాయతీ సెక్రెటరీ అంజయ్య కారోబార్ వడ్ల ప్రభాకర్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తుమ్మలూర్‌లో ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సబితారెడ్డి, అందెల శ్రీరాములు, మేయర్ పారిజాత





మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు28): మండలంలోని తుమ్మలూరు గ్రామంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ, ఇరుముడి పూజను శనివారం ఘనంగా నిర్వహిచారు. మాజీ ఉపసర్పంచ్ గంట అర్పిత వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో కేశవగురుస్వామి అమృత హస్తాలతో శ్రీశ్రీ అయ్యప్ప స్వామికి అభిషేకాలు, అలంకరణతో భక్తులను కనువిందు చేశాయి.పూజ కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, బడంగ్ పేట్ మేయర్ పారిజాత నర్సింహరెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్ది కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మద్ది రామ్‌రెడ్డి, అంబయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ కటికల శ్రీహరి, గంట రామ్‌రెడ్డి, గోవర్ధన్, నర్సింహ, మంత్రి రాజేష్,జంగయ్య, భక్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారులను ఇబ్బందులకు గురిచేయోద్దు

- ఇండ్లులేకనే ఇందిరమ్మ పథకానికి దరకాస్తు చేసుకుంటే ఇంటిపన్నులు కట్టాలనడం సరికాదు
- అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలమేరకే పేదలకు ఇబ్బంది లేకుండ సర్వే పూర్తిచేయాలి
- ఇందిరమ్మ కమిటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరెలా చూడాలి : మాడ్గుల మాజీ ఎంపీటీసీ సభ్యులు కొత్త పాండుగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 28): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీ మేరకు అర్హులైన నిరుపేద లందరికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయడానికి క్షేత్రస్థాయి సర్వేకు శ్రీకారం చుట్టిందని మాడ్గుల తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్ అన్నారు. ఇండ్లే లేక ఇందిరమ్మ పథకానికి దరకాస్తు చేసుకున్న పేదలను కొందరు సర్వే అధికారులు ఇంటిపన్నులు చెల్లిస్తేనే మీ పేర్లు ప్రభుత్వానికి పంపే యాప్‌లో నమోదు చేస్తామని భయపెడుతున్నట్లు వివిధ గ్రామాల పేదలు వాపోయినట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామంలో శనివారం పాండుగౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని చవిచూస్తున్నాగాని ఎన్నికలకు ముందు ఇచ్చిన గ్యారెంటీ పథకాలతో పాటు మెనిఫెస్టోలో పొందుపర్చిన హామిల అమలుకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో ప్రజలకు ఇస్తామన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒక్కటి కూడ మంజూరు చేయకపోగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజాపాలనతో ఆందోళనకు గురై కాంగ్రెస్‌పై బురదజల్లే యత్నానికి ఒడిగట్టి ప్రజలను మభ్యపెట్టజూస్తున్నట్లు పాండుగౌడ్ విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాపాలనలో అర్హులైన ప్రతి పేదకు సొంతిల్లు నిర్మాణానికి 5లక్షల రూపాయలు మంజూరు చేసేందుకు ప్రణాళికతో ముందుకు సాగుతున్నదని, లబ్ధిదారుల ఎంపికకు చేపట్టిన సర్వే ఈనెలాఖరుతో ముగుస్తున్నందున గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు సర్వే అధికారులు దరకాస్తుదారులైన పేదలను ఇబ్బందులకు గురిచేయకుండ చూడాలని కోరారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న పేదలందరూ సర్వే అధికారులకు తమ ఇంటి స్థలాలు, ఇతర ధ్రువపత్రాలు అందించి ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు పొందాలని సూచించారు.

## దేవాలయ అభివృద్ధికి రూ.2.50 లక్షల విరాళం

★దాతకు కృతజ్ఞతలు తెలిపిన దేవాలయ కమిటీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 28): మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో నిర్మించిన పెద్దమ్మ దేవాలయ అభివృద్ధికి రూ.2.5 లక్షల విరాళం అందించారు. దేవాయలంలో మౌళిక వసతుల కోసం దాత కాంట్రాక్టర్ రామ వంశీ భారీ విరాళం అందించి దైవ భక్తిని చాటుకున్నారు. దాతకు ముదిరాజ్ కమిటీ ఆద్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు వారికి లభించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.సన్నీళ్ళ శ్రీరాములు,సన్నీళ్ల వెంకటేష్, యాదయ్య, నారాయణ, చింతల మల్లేష్, డిల్లీ సురేష్, అరిగె మహేందర్, జక్కులు రాజు, సన్నీళ్ల రాజేందర్, శ్రీకాంత్, అరిగె అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిథిలా నగర్ కాలనీలో అయ్యప్ప మహా పడిపూజ

★అయ్యప్ప మహా పడిపూజ లో పాల్గొనీ, 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన సబితా



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 28):శనివారం సాయంత్రం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన జిల్లెలగూడ మిథిలా నగర్ కాలనీ శ్రీరస్తు కన్వెన్షన్ హాల్లో ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ గురుస్వామి 16వ డివిజన్ కార్పొరేటర్ 25వ సంవత్సరం అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం శాసనసభ్యురాలు రాష్ట్ర మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విచ్చేసి పూజలో హాజరై, 16 డివిజన్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ ముద్రించిన 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మీర్పేర్ మున్సిపల్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్, లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజకుమార్, సిద్దాల పద్మ అంజయ్య, రాష్ట్ర బంజారా సంఘ నాయకులు జిల్లెల గూడ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఏనుగులు అనిత అనీల్ కుమార్ యాదవ్, మీర్పేట్ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జిల్లెల్ల లక్ష్మయ్య యాదవ్, టెంపుల్ డైరెక్టర్ మేకల యాదగిరి, బి ఆర్ఎస్ వర్కింగ్ మహేశ్వరం నియోజకవర్గ అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మేకల కృష్ణ యాదవ్, కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో ఈ కిడ్స్ పోటీలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28):జల్ పల్లి, శ్రీరామ కాలనీ నారాయణ స్కూల్ లో ఈ కిడ్స్ పోటీలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ లో జరిగిన ఈ కిడ్స్ పోటీలలో భాగంగా చిన్నారులు పాటలు,కథలతో స్కూల్ ఉపాధ్యాయులను, వారి తల్లిదండ్రులను అలరించారు. ఈ కార్యక్రమంలో ఈ కిడ్స్ కోఆర్డినేటర్ ప్రియాంక, ప్రిన్సిపల్ రవికుమార్, హరిత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి పల్లకి సేవ



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 28) : మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ గ్రామంలో గల చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తులు పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. భక్తులు, భజన బృందం ఆధ్వర్యంలో భజనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి భక్తులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణానికి చెందిన చేగు భద్రప్ప దేవాలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను 6వ వార్డు కౌన్సిలర్ లతశ్రీ శ్రీశైలం చేతుల మీదుగా ఆవిష్కరించారు. అదేవిధంగా దేవాలయంలో అన్నదాన నిర్వహణ కోసం కాంట్రాక్టర్ యెన్నం గోపాల్ రెడ్డి రూ.10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, చెంది మహేందర్‌రెడ్డి, పులిమామిడి శ్రీశైలం గౌడ్, యంసాని నర్సింహులు, వసంతరావు, అన్నారం రఘు గౌడ్, శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘువేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, శంకరయ్య యాదవ్, బచ్చన్న, కొత్త సత్తయ్య, సుధాకర్ రెడ్డి, రవీందర్, సింగపాక లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పక్కాగా చేపట్టాలి

### ఎంపీడీవో బాలశంకర్





మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 28) : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పంచాయతీ కార్యదర్శులు పక్కాగా నిర్వహించాలని ఎంపీడీవో బాలశంకర్ అన్నారు. శనివారం ఆరుట్ల గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలించారు. ఇండ్లు లేని నిరుపేదలతో ఆయన మాట్లాడారు. ఏళ్ల తరబడి ఒకే ఇంటిలో మూడు, నాలుగు కుటుంబాలు నివాసం ఉంటున్నామని, తమకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. అనంతరం గ్రామంలోని ఎస్సీ హాస్టల్‌ను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ కమీషన్ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు త్వరితగతినపరిష్కరించాలి :-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి:జిల్లాలోని దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు వారితో సమగ్రంగా చర్చించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు.శనివారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు,దివ్యాంగుల సంఘాలు ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడారు. దివ్యాంగులకు ప్రతినెల మొదటి శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.సదరన్ సమస్యలపై అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ కొరకు, రెన్యూవల్ కొరకు సంబంధిత దివ్యాంగులకు ఫోన్ చేసి సమాచారం అందించాలని వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. సదరం క్యాంపులో స్లాట్ బుకింగ్ కోసం మొబైల్ యాప్ లో సిటిజన్స్ స్లాట్ బుకింగ్ సదుపాయంఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.నెలలో రెండుసార్లు సదరం స్లాట్ బుకింగ్, నిర్వహించాలన్నారు.వెయిటింగ్ ఇబ్బందులను తొలగించే చర్యలు అధికారులు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్డిఏ అధికారులు సమన్వయంతో దివ్యాంగులకు ఇబ్బందులు దళిత కుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు.శనివారం, సోమవారం ప్రజావాణి కి వచ్చే దివ్యాంగుల కొరకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలి, బ్యాటరీ ఆటో ట్రాలీ ని కూడా ఏర్పాటు చేయాలి సంక్షేమ శాఖ అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి డబ్ల్యు ఓ, లలిత కుమారి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరెంటెంట్ అనిల్ కుమార్, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు అడివయ్య, బసవరాజ్ , జుబేదా,ప్రవీణ్ కుమార్ ,జ్ఞానేశ్వర్,నర్సింలు ,సునీల్ ,మహేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నడకతో ఆరోగ్యం పదిలం గజ్వేల్ వాకర్స్ టీమ్



గజ్వేల్ మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో గజ్వేల్ వాకర్స్ టీమ్ అని ఒక సమూహంగా ఏర్పడి ప్రతినిత్యం ఉదయం గజ్వేల్ నుండి క్యాసారం వరకు నడుస్తూ, వ్యాయామం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు ఈ సందర్భంగా గజ్వేల్ వాకర్స్ టీమ్ సభ్యులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని నడక ద్వారా ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, గజ్వేల్ వాకర్స్ టీమ్ అని ఏర్పాటు చేసుకొని దాదాపు 51 మంది సభ్యులం గత రెండు దశాబ్దాలుగా ప్రతినిత్యం ఉదయం ఐదు గంటలకు గజ్వేల్ నుండి బయలుదేరి క్యాసారం వరకు నడుస్తూ తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలో ఒక పది నిమిషాలు లాఫింగ్ టైం అని ఏర్పాటు చేసుకొని, జోక్స్ వేసుకుంటూ నవ్వడం జరుగుతుందని నవ్వడం వల్ల, మానసిక ప్రశాంతత లభిస్తుందని అలాగే వ్యాయామం కూడా చేయడం జరుగుతుందని నడక, వ్యాయామం, నవ్వడం వల్ల మాకు ఎంతో సంతోషంగా ఉంటుందని, చాలా తక్కువసార్లు దవాఖానకు వెళ్లిన సందర్భాలు ఉంటాయని ప్రతి ఒక్కరూ వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. అలాగే ప్రతినిత్యం గజ్వేల్ నుండి క్యాసారం వరకు నడుస్తున్న మాకు ఈ ప్రాంతంలో ఒక జిమ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి విన్నవించారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ వాకర్స్ టీమ్ సభ్యులు ఉత్తనూరి మోహన్ బాబు, డాక్టర్ సుదర్శన్, రాచకొండ శ్రీనివాస్, డాక్టర్ ఎల్లేష్, అల్లాడి శ్రీనివాస్, లింగం ,శంకర్, బాలరాజు, బాల మల్లు, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బైరాన్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో చెట్లు నరికివేత

మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో పెంచిన టేకు చెట్లను గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్ విద్యాశాఖ అధికారుల ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లను నరికి వేశారు. దీంతో గ్రామానికి చెందిన పలువురు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాయుడు శనివారం గ్రామానికి వచ్చి పాఠశాలలో నరికివేతకు గురైన చెట్లను పరిశీలించినట్లు బీట్ ఆఫీసర్ రాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా మూడు టేకు చెట్లను నరికి వేసినట్లు తెలిపారు. నరికి వేసిన చెట్లను తమ ఆధీనంలోకి తీసుకొని తదుపరి తనపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.



## పేద విద్యార్థులను గణితంలో ముందుకు తీసుకు వెళ్లడమే లక్ష్యం : లీడ్ లైఫ్ హపిలీ వారి పాత్ ఫైండర్




సిద్దిపేట:మేజర్ న్యూస్: వేద విద్యార్థులు గణితంలో వెనుకబడిన విద్యార్థులను వెతికి వారికి గణితంలో మెలకువలు నేర్పించి వారికి సంబంధిత స్టడీ మెటీరియల్స్ అందించి పరీక్షలు నిర్వహించి వారిలో దాగిన నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు లీడ్ లైఫ్ హాపీలీ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా తాము కృషి చేస్తున్నామన్నారు లీడ్ లైఫ్ హ్యాపీ లీ స్వచ్ఛంద సంస్థ సభ్యులు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ లీడ్ లైఫ్ హాపీలీ సంస్థ ఆధ్వర్యంలో తాము వందకు పైగా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లోని 6,7,8 తరగతుల్లో చదువుతున్న విద్యార్థులకు %జూఫ్ష్ర టఅఅనవతీ% ఫేస్-1 పరిక్షను ఈ నెల 28న నిర్వహించామని తెలిపారు.ఫేస్-2 పరీక్ష ఫిబ్రవరి,2025లో నిర్వహిస్తామన్నారు. ఈ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడంతోపాటు భవిష్యత్తులో జరిగే ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ కి ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. లీడ్ లైఫ్ హాపీలీ అనేది ఒక స్వచ్ఛంద సంస్థ అని దానికి ఆర్గనైజేషన్ ఫౌండర్:కోణం శ్రీకాంత్.%మీాఎ% ఐఐటి మద్రాస్, ప్రధాన కార్యదర్శిగా:పంజా రమేష్ యాదవ్,కోఆర్డినేటర్ గా:పెద్ద%శీ%కుల దేవేందర్,సిద్దిపేట డివిజన్:కోణం చంద్రం,పాతకోటి రాజు,గజ్వేల్ డివిజన్:తాళ్ల నాగరాజు,పాతకోటి ప్రకాష్,సందీప్,దుబ్బాక:రాహుల్, నిఖిల్,చేర్యాల డివిజన్: బిక్షపతి,జగదేపూర్ యాదగిరి, కొండపాక డివిజన్:రవి,భూషణ్, శ్రీనివాస్,శంకర్,కిషోర్ యాదగిరిలతో కలిసి తామంతా గత కొన్ని నెలల నుంచి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు పలువురి దాతల సౌజన్యంతో స్టడీ మెటీరియల్, పుస్తకాలను కూడా ఉచితంగా అందించామని తెలిపారు.ఈ ఫేస్ -1 కార్యక్రమానికి ఉషోదయ యూత్ దుద్దెడ వారి సహకారం అందించారని తమకు సహాయ,సహకారాలు అందిస్తున్న వారికి తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా ధన్యవాదములు తెలియజేశారు.ఈ సమావేశంలో సంస్థ ఫౌండర్ శ్రీకాంత్,ఆర్గనైజింగ్ హెడ్ పంజ రమేష్ యాదవ్,కోఆర్డినేటర్ పి. దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



మద్దూరు/మేజర్ న్యూస్: మద్దూరు మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు పానుగంటి తిరుపతయ్య వైదిక నిర్వహణలో శనివారం శని త్రయోదశి జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నవగ్రహాల అభిషేకం, మంత్ర పుష్పార్చన, మంగళహారతి భజన వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయ నూతన పాలక మండలి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ కేంద్రంలోని వీరభద్రేశ్వర ఆలయ నూతన పాలక మండలిని ఎన్నుకోవడం జరిగిందని సభ్యులు తెలిపారు. నూతన సభ్యులుగా సంగీతం గ్రామానికి చెందిన బ్యాగరి కృష్ణవేణి వీరేశం ఎన్నిక కావడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర దేవాలయ శాఖ జీవోను విడుదల చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర దేవాలయ శాఖ మంత్రి కొండ సురేఖ, గారికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో దేవాదాయ శాఖ సభ్యులుగా నియమించినందుకు, పార్టీకి కష్ట కాలంలో సేవ చేసినందుకు ఉన్నత పదవులు అందించడం వల్ల మంత్రికి ఎంపీ సురేష్ కుమార్ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంజయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : భారత మాజీ ప్రధాన మంత్రి, ఆర్థిక వేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ కు మండల కేంద్రంలో ఓబీసి సెల్ మండల అధ్యక్షులు బంక చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి.. ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక విధానాలతో విప్లవాత్మక మార్పులు తెచ్చి గొప్పనేతగా సమర్ధవంతమైన ప్రధానిగా దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయారన్నారు.అపర చాణక్యుడు ఆర్థిక వేత్త, ఉపాధి హామీ పథకం,విద్యాహక్కు, ఆధార్ కార్డు,ఆహార భద్రతా చట్టం వంటి సంస్కరణల తో దేశ పురోగతిని మార్చి,దేశప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని పొందారన్నారు. ఆర్థిక సంస్కరణల పితామహుడుగా గుర్తింపు పొందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అస్తమయం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మంద పాండు,బస్వాపూర్ మాజీ సర్పంచ్ కేదారి సదాశివారెడ్డి, కాంగ్రెస్ ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, గ్రామ శాఖ అధ్యక్షులు గుడుమల్ల మల్లేశం, నాయకులు జేరిపోతుల రాజేందర్, ఎండి బాబుమియా, మల్యాల శ్రీను, పొన్నం గణేష్, పండ్యాల వెంకటరెడ్డి, గుడిసె అంజయ్య, కొలను రాజు, ఏ శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.